మార్నింగ్ ఎడిషన్

# వాస్తవం

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం

02.05. 2025




## అసమానతలు తొలగిపోయేలా కృషి చేయాలి



**హైదరాబాద్:** భౌగోళిక తెలంగాణ తెచ్చుకున్నప్పటకీ.. సామాజిక తెలంగాణ సాధించలేకపోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు కవిత శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తెలంగాణ భవన్‌లో కవిత మీడియాతో మాట్లాడారు. సామాజిక తెలంగాణ దిశగా భవిష్యత్తు అడుగులుండాలని చెప్పారు. మేడే స్ఫూర్తితో తెలంగాణలో అసమానతలు తొలగిపోవటానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు.రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 8 లక్షలు ఉంటే.. వికారాబాద్‌లో లక్ష 58వేలు మాత్రమేనని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. పది కిలోమీటర్ల దూరంలోనే ఇంత వ్యత్యాసం ఉండటం ప్రమాదకరమని అన్నారు. అసమానతలు తొలగిపోవడానికి మేడే స్ఫూర్తి కావాలని చెప్పారు. రైతుబంధు కింద ఎకరం ఉంటే రూ.10 వేలు.. పది ఎకరాలుంటే లక్ష రూపాయలు ఇచ్చామని.. కానీ భూమి లేని కార్మికులకు ఏమీ చేయలేకపోయామని తెలిపారు. భవిష్యత్తులో భూమి ఉన్నా.. లేకున్నా ఎలా ఆదుకోవాలనే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన కార్మికుల సమ్మెకు జాగృతి మద్దతు ఇస్తోందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం

### విద్యుదాఘాతంతో తల్లికొడుకు దుర్మరణం



**తాడూర్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో తల్లికొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. జిల్లాలోని తాడూర్ మండలం తుమ్మల సాగర్ గ్రామంలో గురువారం పిండి గిర్నిలో విద్యుత్ షాక్‌తో జయమ్మ (38) , ఆమె కుమారుడు శ్రీకాంత్ (15) మృతి చెందారు. కుమారుడు శ్రీకాంత్ గిర్నిను స్టార్ట్ చేయగానే విద్యుత్ షాక్‌కు గురై విలవిలలాడుతుండగా తల్లి గమనించి కాపాడేందుకు వెళ్లి ఆమె కూడా విద్యు త్‌ఘాతానికి గురైంది. ఈ ఇద్దరిని దూరం నుంచి గమనించిన కూతురు వెంటనే విద్యుత్ మీట ర్‌ను ఆఫ్ చేసింది . అప్పటికే తల్లి మృతి చెందగా కుమారు డు కొన ఊపిరితో కొట్టుమి ట్టాడు. అంబులెన్స్‌కు వచ్చే సరికి అతడు కూడా మరణిం చడంతో ఆ కుటుంబంలో రోదనలు మిన్నంటాయి.

# ఎవరినీ వదిలిపెట్టం

- దేశంలో ఉగ్రదాడులను సహించం
- దుశ్చర్యకు పాల్పడిన వారికి శిక్ష తప్పదు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వార్నింగ్



పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దాడికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు కేంద్రమంత్రి నివాళు లర్పించారు.

**ఢిల్లీ:** పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దాడికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు కేంద్రమంత్రి నివాళులర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో బోడో సామాజికవేత్త ఉపేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారన్నారు. ప్రభుత్వం వారిపై బలంగా పోరాడుతుందన్నారు. మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటేనన్నారు. ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది మోదీ సర్కార్ అనీ.. ఎవరినీ వదిలిపెట్టదని హెచ్చరించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారికి తప్పనిసరిగా శిక్ష పడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతమైనా.. వామపక్ష తీవ్రవాదం ఉన్న ప్రాంతం అయినా, కశ్మీర్‌పై ఉగ్రవాద నీడ అయినా ప్రభుత్వం అందరికీ బలమైన సమాధానం ఇస్తుందన్నారు. ఎవరినీ వదిలిపెట్టబోమని.. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో 140 మంది భారతీయులే కాకుండా ప్రపంచం మొత్తం భారత్‌లో నిలుస్తుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచంలోని అన్ని దేశాలు ఐక్యంగా ఉన్నాయన్నారు. ఉపేంద్రనాథ్ విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బోడో సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా వారి భాష, సంస్కృతి, అభివృద్ధి కోసం పోరాడిన చిన్న తెగులకు ఈ విగ్రహం కీలకమైందన్నారు. బోడోఫా విగ్రహం బోడో సమాజంపై మాత్రమే కాకుండా అన్ని చిన్న తెగలపై కూడా గౌరవాన్ని పెంచుతుందన్నారు.

**జమ్మూకాశ్మీర్,** పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. అమిత్ షా మాట్లాడుతూ.. ‘ ఉగ్రవాదాన్ని అం తం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమా ధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలిపెట్టదు. వెంటాడి వెంటాడి అం తం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందే’ అని అన్నారు.

## సమ్మె ఆలోచన వీడాలి విజ్ఞప్తి చేస్తున్నా..

### సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నా.. కార్మికులు సమ్మె ఆలోచన వీడాలి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది. ఆర్టీసీ కార్మికులు పంతాలు,పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడు తాం .. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. మీ కోసమే ఖర్చు చేస్తాం.. ఒక్కసారి ఆలోచించండి అని రేవంత్ అన్నారు.ఇక కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. సమ్మెపోటు రాష్ట్రానికి నష్టం చేకూర్చుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది. ప్రతిపక్ష పార్టీల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను. ఉట్టి తెగి పడాలని మాజీ సీఎం రోజూ శాపనార్థాలు పెడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదని మాజీ సీఎం గుర్తుంచుకోవాలి అంటూ కేసీఆర్‌పై రేవంత్ మండిపడ్డారు.

## ఆర్టీసీ సమ్మెకు కౌంట్‌డౌన్



**హైదరాబాద్:** తెలంగాణలో ఆర్టీసీ సమ్మెకు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ నెల 7వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోతాయని ఆర్టీసీ జేఏసీ నేతలు తెలిపారు. సమ్మెలో 40వేల మంది కార్మికులు పాల్గొంటారన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి మూడు నెలలు అవుతున్నా.. ఆర్టీసీ యాజమాన్యం చర్చలకు పిలవకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో సమ్మెకు వెళుతున్నట్లు కార్మిక సంఘాలు తెలిపాయి. ఆర్టీసీ పరిరక్షణ, ఇతర సమస్యల పరిష్కారంపై కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు 21 ప్రధాన సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లతో 7వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు ఆర్టీసీ జేఏసీ చేసిన ప్రకటించింది.

### సమ్మెకు వెళ్లొద్దు, సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి పొన్నం



ఆర్టీ సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని ఆర్టీసీ సమస్యల పరిష్కారినికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. గత పదేళ్లలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను చెల్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సమ్మెకు వెళ్లొద్దని యూనియన్లకు మంత్రి పొన్నం సూచించారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తోందని, ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.పెండింగ్ బకాయిలు, టీఏ, డీఏలు చెల్లించడంతోపాటు ఆర్టీసీలో కొత్త నియామకాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సమ్మె చేపడితే ఇబ్బందులు వస్తాయని మంత్రి పొన్నం పేర్కొన్నారు.




## గోల్కొండ బోనాలకు డేట్ ఫిక్స్

### షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు



**హైదరాబాద్:** నగరంలో నిర్వహించే బోనాల సంబరాల షెడ్యూల్‌ను దేవాదాయశాఖ అధికారులు విడుదల చేశారు. చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటించారు. మరో రెండు నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి.రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలను పరిశీలిస్తే.. చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న, లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనున్నాయి. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

### షెడ్యూల్ ఇదే..

జూన్ 26వ తేదీ గురువారం మొదటి బోనం, 29వ తేదీ ఆది వారం రెండవ బోనం, జూలై 3వ తేదీ గురువారం మూడవ బోనం, 6వ తేదీ ఆదివారం నా ల్గవ బోనం, 10వ తేదీ గురు వారం ఐదవ బోనం, 13వ తేదీ ఆదివారం ఆరవ బోనం, 17వ తేదీ గురు వారం ఏడవ బోనం, 20వ తేదీ ఆదివారం 8వ బోనం, 24వ తేదీ గురువారం 9వ బోనం

# కళ్ళకల్‌లో ఘనంగా కార్మికుల దినోత్సవం

**వీరబోయిన సత్యనారాయణ ముదిరాజ్**

**వాస్తవం :మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు వీరబోయిన సత్య నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం కార్మికుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మే డేని పురస్కరించుకొని జాతీయ రహదారి వద్ద కార్మికులతో కలిసి సత్యనారాయణ ముదిరాజ్ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడానికి అందరూ ఏకం కావాలని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే మొదటి రోజు కార్మికుల దినోత్సవం జరుపుకుంటారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలగకుండా తమ సమస్యల పరిష్కారం కొరకు కుల మ



తాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. అనంతరం కళ్ళకల్ గ్రామం నుండి ముప్పిరెడ్డిపల్లి,జీడిపల్లి,కూచారం గ్రామాలలో భారీ సంఖ్యలో కార్మికులంతా కలిసి బైకు ర్యాలీ నిర్వహిస్తూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కర్రి శ్రీనివాస్, కోశాధికారి ఎర్ర శ్రీనివాస్,మండల సెక్రెటరీ కట్కే కిషన్,గౌరవ అధ్యక్షులు యెషం వెంకటేష్,సభ్యులు తొంట శంకర్,గోపాల్,శ్రీను,సిద్దు పాల్గొన్నారు.

# కుల గణనను స్వాగతిస్తున్నాం

**ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**వాస్తవం : వరంగల్**



కేంద్ర కేబినెట్ తీసుకున్న కుల గణన నిర్ణయాన్ని ఎం పీ ఆర్. కృష్ణయ్య స్వాగతించారు. బీసీల ఉద్య మ విజయంగా అభివర్ణించారు. బీసీ భవన్‌లో గురు వారం రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గేను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, కుల గణన కోసం దేశవ్యాప్తంగా పోరాటం చేశాం. ఇది బీసీ లకు న్యాయం అని అన్నారు. చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ, “మహా పాదయాత్రలు, ధర్నాలు, దీక్షలతో ఈ విజయం సాధించాం. ఉద్యమం ఇంకా కొనసాగుతుంది అన్నారు. కార్యక్రమంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉత్తిత్తి కట్టడమేనా?

**భూ రికార్డులు తడిసి ముద్దౌతున్నాయి**

**రికార్డులు తడవకుండా కవర్ కప్పి కవర్ చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం**

**వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతున్న మండల ముఖ్య భూ పత్రాలు**

**ఎప్పుడు కూలుతుందో తెలియక, అర చేతుల్లో ప్రాణాలు పెట్టుకుంటున్న అధికారులు,**

**13 సంవత్సరాలకే శిథిలావస్థలో మందమర్రి రెవెన్యూ కార్యాలయం ,**

**నాటి అధికారుల అలసత్వమా.. లేదా కాంట్రాక్టర్ చేతి వాటమా..?**

(మోకనపల్లి బద్రి)

**వాస్తవం : మందమర్రి:**










మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం ఖర్చు చేసి 04-08-2012 సంవత్సరంలో నూతనంగా నిర్మించిన మండల రెవెన్యూ కార్యాలయం కొద్ది రోజుల్లో కూలడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే భవనంలో ఉన్న అన్ని గదులు వర్షానికి తడుస్తూ గత కొన్ని రోజులుగా ముఖ్య రికార్డులన్నీ వర్షపు నీటితో తడిసి ముద్ద అవుతున్నాయి. వీటిని కాపాడడానికి అధికార సిబ్బంది కవర్లు కప్పుతూ.. నానా తంటాలు పడుతున్నారు. ఆనాటి పాలన వ్యవస్థ ,ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ చేతి వాటం ,ప్రజలకు శాపంగా మారిందనేది ఇట్టే కనపడుతోంది .ఒక నిర్మాణం చేపట్టడానికి ఎలాంటి ఇసుక వాడాలి ,సిమెంట్ వాడాలి , ఇదేం చూడకుండానే ప్రభుత్వ ధనమే కదా మన ఇంట్లో నుండి డబ్బు ఖర్చు పెట్టడం లేదు కదా అనే సాకుతో కమీషన్లకు కక్కుర్తి పడి సరిగ్గా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల , 13 సంవత్సరాలకే ఒక నూతన ప్రభుత్వ భవనం కూలడానికి సిద్ధంగా ఉంది. నాటి పాలకులే నేడు పాలనలో ఉన్నారు. కేవలం మారింది రాజకీయ పార్టీ మాత్రమే.. మండల ప్రజలు కాదు , పాలకులు కాదు, అంటూ .. ఇక్కడి ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మండలానికి సంబంధించిన భూ రికార్డులు తడిసి ముద్ద అయితే విపరీత పరిణామాలు చోటుచేసుకుంటాయి. దీంతో అనేక సమస్యలు నెలకొనే ప్రమాదం ఉందనే ఆందోళన సర్వత్రా నెలకొంది. వెంటనే యంత్రాంగం మేల్కోకపోతే మందమర్రి భూ రికార్డుల మాయం అనే వార్త కొద్దిరోజుల్లో.. వినవలసి వస్తుందని, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిది- చివరిదిగా మిగిలిపోతుందని పలు రాజకీయ నాయకులు, విద్యావేత్తలు ,మేధావులు మండల ,పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

PUBLISHED,OWNED BY BANDARI MARUTHI ON BEHALF OF SRK MEDIA 8-1-401/1, KATTARAMPUR, KARIMNAGAR, TELANGANA,9618181112: EDITOR-IN CHIEF: MANASANI KRISHNA REDDY

# మానవ సేవే మాధవ సేవ

## డాక్టర్.చందా విజయ్ కుమార్






**వాస్తవం:మట్టేవాడ**

వరంగల్ జిల్లా కేంద్రంలోని ఏవివి వాకర్స్ అధ్యక్షులు మిట్టపల్లి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ వి వి కళాశాల కరస్పాండెంట్ కం సెక్రెటరీ డాక్టర్ చందా విజయ్ కుమార్ విశిష్ట అతిథిగా ఆల్ ఇండియా 11 ర్యాంకర్ సాయి శివాని విచ్చేసి ప్రారంభించారు. అనంతరం వాకర్లను ఉద్దేశించి డాక్టర్ చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ చలివేంద్రం అనేది ఎండాకాలం లో బాటసారిల దాహం తీర్చడానికి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. సాయి శివాని మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అన్నిటికంటే ఉత్తమమైన సేవ అని ప్రతి ఒక్కరూ తమ వంతు సమాజానికి సేవ చేయాలని మానవ సంబంధాలు పెంచుకోవాలని ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఏవివి యాజమాన్యనికి. వాకర్స్ ను అభినందిస్తున్నానని, ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం క్రమశిక్షణ కటోర పరిశ్రమ అంకితభావంతో ఎవరైతే చదువుతారో వారు తప్పకుండా ఉన్నత స్థానంలో ఉంటారని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందా శ్రీకాంత్ వాకర్స్ ప్రెసిడెంట్ సుధాకర్, మనోహర్ బాబు, ఇట్టబోయిన రాజు,ధనుంజయ, విశ్వేశ్వర్, వెంకటస్వామి, జంజం కరుణాకర్, రవ్వశ్రీను, కొమరవెల్లి రవికుమార్, పూర్ణచందం, చందా రఘువీర్, వెంకటేశ్వర్లు, సారంగపాణి, సంపత్, శ్రీనివాస్. కుమారస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు, వీరేశలింగం పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా బరపాటి గోపి వ్యవహరించారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా మేడే



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పాత బస్టాండ్ కూడలి వద్ద మేడే సందర్భంగా జెండా ఎగరవేశారు.ప్రతి సంవత్సరం మే డే సందర్భంగా ఎందరో కష్ట ఫలితం జెండా ఎగరవేస్తున్నామని, కార్మికులను యంత్రంలా వాడుకొని వదిలిపెడుతు న్నారని ,పనికి తగ్గ వేతనాలు కష్టంకు తగిన వేతనం ఉండాలని కార్మికులు అన్నారు. ఎవరు అండ లేకపోయినా మాకు మేడే జెండా అండగా ఉంటుందని ఎందరో త్యాగమూర్తులు అమరులయ్యారని వారి జ్ఞాపకాలు ఎప్పటికీ మరువమని. మే డే ఉత్సవం ఘనంగా జరుపుకున్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో మేడే



**వాస్తవం : ఇల్లందకుంట :**

ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాలను సిఐటియు కార్మిక విభాగం ఇల్లందకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలైన హమాలి కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల, ఆధ్వర్యంలో మల్యాల, శ్రీరాములపల్లి, వంతడుపుల, ఇల్లందకుంట గ్రామాల్లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు జిల్లా నాయకులు చెల్పూరీ రాము, రైతు సంఘం మండల సహాయ కారదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు రమేష్, గురుకుంట్ల కట్ట స్వామి, రాజేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జమ్మకం వెంకన్న, రావుల ఎల్లయ్య, సారయ్య, శ్రీనివాస్, రవి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కొత్తూరు మల్లయ్య, రాజు, సంపత్, కార్మికులు పాల్గొన్నారు.



## మేడే జెండా ఎగురవేసిన చిప్ప వెంకటేశ్వర్లు నేత

**వాస్తవం : వరంగల్**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కొత్తవాడ 80 ఫీట్ల రోడ్డులో చేనేత కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఎగురవేత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నేతలు రాయిని శ్రీనివాస్, దామెర రాజ్ కమల్, బాసాని కరుణాకర్, పిట్ట రాములు, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ఎగురవేసిన మంత్రి కొండా



**వాస్తవం: వరంగల్**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి శ్రేయస్సు కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

### లయన్స్ క్లబ్ గోదావరిఖని స్ఫూర్తి వారిచే

## కూలర్ బహుకరణ



**వాస్తవం: ఫెర్టిలైజర్సిటీ**

లయన్స్ క్లబ్ గోదావరిఖని స్ఫూర్తి వారిచే రంగారావు కిరణ్మయి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొనే విద్యార్థుల సౌకర్యార్థం ప్రాథమికోన్నత పాఠశాల ఎల్కలపల్లికి కూలర్ బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి జోనల్ చైర్మన్ లయన్ వినోద్ , జి ఈ టి లయన్ నరేష్ , ప్రెసిడెంట్ లయన్ నార్ల ప్రసాద్ , సెక్రటరీ లయన్ శ్రీధర్ , సభ్యులు ప్రవీణ్, విక్రమ్, బయ్యపు ప్రభంజన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు రాములు, రాజేష్, రాజమౌళి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గీసుకొండలో మేడే జెండావిష్కరణ

వాస్తవం : గీసుకొండ

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గీసుకొండ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ తోగిటి బ్రహ్మచారి జెండా ఆవిష్కరించారు. కార్మిక దినోత్సవం సందర్భంగా మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం, అనంతారం, మచ్చాపురం, మనుగొండ, వంచనగిరి, గొర్రెకుంట, ధర్మారం, ఉకల్ గ్రామాల్లో సీఐటీయూ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, వర్కర్లు, హెల్పర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు వీరగోని నిర్మల, సింగారపు రాజు, మండల నాయకులు గోరుకంటి రమేష్, గుండా రమేష్, దూడ మొగిలి తదితరులు పాల్గొన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కొమ్మల, విశ్వనాథపురం, గంగాదేవిపల్లి గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు జక్కుల వెంకన్న, బండి కొమ్మల ఐలయ్య, దేవులపల్లి బుచ్చయ్య, వైనాల స్వామి పాల్గొన్నారు.

## ఎలుకుర్తి (హ)లో ఆటో యూనియన్ జెండావిష్కరణ



వాస్తవం: గీసుకొండ

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన న్యూ కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూ కాకతీయ యూనియన్ అధ్యక్షులు బైరి సూర్యనారాయణ ఉపాధ్యక్షులు రమేష్ కార్యదర్శి గుండ్ర బిక్షపతి తుమ్మలపల్లి యువరాజ్,ఆడెపు కృష్ణ, బండి రాజు, దేగల రాజు, గంగాధరి అశోక్, అల్లం శ్రీను, పరిష రమేష్,ఒద్యారపు కుమార్ స్వామి, కొమ్మెర రజిని కుమార్, హనుమ కొండ రాజు,పొదల రాజు,గట్ల నరసింహస్వామి,గాదం నాగరాజు,కంచి దామోదర్,మంద రమేష్ పాల్గొన్నారు.

# గీసుకొండలో చలివేంద్రం ప్రారంభం

వాస్తవం: గీసుకొండ

గీసుకొండ మండల కేంద్రంలోని బ్యాంక్ ప్రధాన కూడలిలో చలివేంద్రాన్ని మామునూరు ఏసీపీ తిరుపతి, గీసుకొండ సీఐ మహేందర్ ప్రారంభించారు. ఉక్కపోత వేళ ప్రజలకు చల్లటి నీరు అందించాలనే సంకల్పంతో, ఈ చలివేంద్రం ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమం గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి గీత-లక్ష్మీనారాయణ దంపతుల సౌజన్యంతో, స్థానికులు కత్తి హేమలత-వెంకటేశ్వర్లు దంపతుల ద్వారా ఏర్పాటైంది. చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, రజిత, పొగాకు కిష్టయ్య, రమ, ముల్క స్రవంతి, కోల



రజని, పసుల శివన్నారాయణ, దేవేందర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి మాట్లాడుతూ, "పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ తాను పుట్టిన గ్రామాన్ని మరవకుండా సేవా కార్యక్రమాలు చేపడుతున్న తీరు అభినందనీయం," అని పేర్కొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి రాజేశ్వర్**

వాస్తవం : బెల్లంపల్లి ఆర్సి

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని బెల్లంపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి రాజేశ్వర్ అన్నారు. బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కేవలం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ నాయకులకు సిఫారసు చేసిన జాబితానే సర్వే చేస్తూ అధికార దుర్వినియోగానికి పాలు పడుతున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చేసిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుపు కోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే చేసినప్పుడే అధికారులు అర్హుల జాబితాను తప్పుల తడకగా అనర్హులతో తయారు చేశారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి వారికి మాత్రమే ఇండ్లను మంజూరు చేయాలని డిమాం డ్ చేశారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో లబ్ధిదారు లయిన నిరుపేదలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



# నిబంధనల ప్రకారమే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ

మండల బేడ బుడగ జంగం నాయకులు

వాస్తవం :ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా షెడ్యూల్ కులాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరైన బేడ బుడగ జంగం సామాజిక వర్గం వారిని కొంతమంది దళిత నాయకులమని చెప్పుకుంటూ వారిని అడ్డుకోవడం సరైన చర్య కాదని బేడ బుడగ జంగం యూత్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కడమంచి రవి పేర్కొన్నారు. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడూతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బేడ బుడగ జంగం సామాజిక వర్గం వారిని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి, ఇతర జిల్లాలలో, మండలాలలో ఉన్నవారు వీరి రక్తసం బంధీకులే అని గుర్తించారు. పూర్తి ఆధారాలతో ఉన్నత అధి కారులకు నివేదించారు. జిల్లా ఉన్నతాధికారులు రెవెన్యూ సిబ్బంది అందించిన నివేదిక పరిశీలన అనంతరం బేడ బుడగ జంగం కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆదేశించారు. పూర్తిస్థాయి విచారణ తర్వాత మాకు కుల ధృవీకరణ పత్రాలు అందజేశారు. కానీ కొంతమంది రాజకీయ నిరుద్యోగులు తమ స్వార్థం కోసం, మమ్ముల్ని బెదిరించి ఇబ్బందులకు గురిచేయడం తగదని సూచించారు. మీకేమైనా అభ్యంతరాలు ఉంటే చట్ట పరంగా ఎదుర్కోవాలని, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు మోతె పెద్ద వెంకటి,పర్వతం శ్రీనివాస్, యూత్ నాయకులు డొక్క రాజేష్, మోతె రాజు,పూర్ణ చందర్, చందు పాల్గొన్నారు.



# లక్ష్మీపురం యు.పిఎస్ స్కూల్ ఆవరణలో సమ్మర్ క్యాంప్

వాస్తవం :ఫర్టిలైజర్ సిటీ

14 డివిజన్ చైతన్యపురి కాలనీ లక్ష్మీపురం యు.పిఎస్ .స్కూల్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమ్మర్ క్యాంప్ పథకం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటరీస్ ముత్యాల శ్రీలత, కొలిపాక పుష్పలత, హెచ్ఎం పద్మావతి , కీర్తి కుమార్ ,ఆర్పి రజిత, కన్నూరి శంకర్ ఎస్ఎం సెల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ గౌస్ మున్సిపల్ కార్పొరేషన్



ఉపాధ్యక్షులు ఇరుకుల సంతోష్ చైతన్యపురి కాలనీ సొసైటీ అధ్యక్షులు సంపత్ ,అంజి మరికొందరు గ్రామ పెద్దలు పిల్లల పేరెంట్స్ పాల్గొన్నారు.

# పైడిపల్లిలో మేడే వేడుకలు

**జండా ఆవిష్కరించిన హమాలీ కార్మికులు**

వాస్తవం: వెల్గటూర్

జగిత్యాల జిల్లా పైడిపల్లి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలోని ఏఐటీయూసీ పక్షాన మేడే వేడుకలు నిర్వహించారు. హమాలీ కార్మికుడు గంగాదరి తిరుపతి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు దుద్దెల మల్లేశం మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నాలుగు



లేబర్ కార్డులను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినాలను వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కంపెనీల్లో పని చేసే కార్మికుల శ్రమ దోపిడి పెరిగి పోయిందని, వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఐలయ్య, బరిగెలా సురేష్, జక్కుల లక్ష్మణ్, చిప్ప మల్లేష్, ఉడుత మల్లేష్, గంగుల సత్తయ్య, ఉడుత మొగిలి, సంఘం మల్లేష్, నల్ల సత్తయ్య, ఎల్లముల కొమురయ్య, గంగుల ప్రసాద్ పాల్గొన్నారు.

## 11కేవి విద్యుత్ వైరు తీగ పడి
# మూడు బర్రెలు మృతి



వాస్తవం : కొత్తగూడ : మండలం కోనాపురం గ్రామంలో బుధవారం రాత్రి వీచిన గాలి దుమారానికి 11 కేవీ విద్యుత్ వైరు తెగి పడి ఓటాయి గ్రామానికి చెందిన చింత కుమార్, స్వామి జున్ను కిరణ్‌లకు చెందిన మూడు బర్రెలు మృతి చెందాయి.దీంతో సుమారు 2లక్షలు నష్టం జరిగినట్లుగా రైతులు వాపోయారు.

# కులగణన హర్షనీయం

లక్ష్మణ్ గౌడ్



వాస్తవం :ముస్తాబాద్

జన గణనలోబీసీ కుల గణన నిర్ణయం పై హర్షం వ్యక్తం చేసిన బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్ ముస్తాబాద్‌లో మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా నిరంతర ఉద్యమాలతో బీసీ ఉద్యమాన్ని ఉధృ తం చేస్తున్న రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేపట్టిన ఉద్యమ ఫలితముగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ గణనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందని పేర్కొ న్నారు. ఆలస్యం అయిన నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లే శం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్,ధర్పల్లి రాజు,పిఅంజయ్య పాల్గొన్నారు.

# బీసీల పోరాటం ఫలించింది



వాస్తవం: సిరిసిల్ల

జనగణనలో కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఇది కేవలం బీసీల పోరాట ఫలితమేనని బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ అన్నారు. సిరిసిల్లలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సురేష్ గౌడ్ మాట్లాడుతూ...బీసీ లపోరాటం ఫలించిందని కేంద్రం కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాకాల శ్రీకాంత్, జిల్లా నాయకులు వేల్పుల మహిపాల్ పాల్గొన్నారు.






# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభని వెలికితీస్తా

## ఇంపాక్ట్ ట్రైనర్ సతీష్ వైద్య

వాస్తవం : ఎండపల్లి

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వర రావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి (ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు ) మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్‌లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్ , అసెస్మెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సతీష్ వైద్య ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ వైద్య మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో , కళాశాలలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు అలాగే వారికి కావలసిన స్కిల్స్ నేర్పిస్తూ వారిలో



దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై చక్కటి అవగాహన కల్పించి వారిని ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని సతీష్ వైద్య తెలిపారు ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను,అది గురు టీం ఆది నారాయణరెడ్డి ,రాజేశ్వరి వడ్లమని నేషనల్ ట్రెజరర్, చక్రి ప్రో రీజినల్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ భవాని , మెంటర్స్ బాలమణి ,జయమ్మ అలాగే నాకు ఇంపాక్ట్ ట్రైనింగ్ లో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత

వాస్తవం: ఎండపల్లి

ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్ల గా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలివాలని తలంచి తమతో పాటు చదువుకున్న బాల్యమిత్రునికి 2002 ఎసెస్సి బ్యాచ్ మిత్రులు గురువారం వారి కూతురు పేరుమీద 58 వేల రూపాయల ఎల్ఐసి ఫిక్సెడ్ బాండ్‌ను , మరో 5 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అంద జేసింది మేమున్నామంటూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు .ఈ సందర్భంగా మిత్రులు కోదురు పాక సతీష్, నిమ్మ దేవేందర్ లు మాట్లాడుతూ రాజేందర్ మృతి చెంది 20 రోజులు గడిచిన భౌతిక కాయం స్వ గ్రామం చేరలేదని తమ మిత్రుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మృత మృతదేహాన్ని తీసుకు రావడానికి స్థానిక ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ చొరవ తీసుకొని సహ



కారం అందించాలని, మృతుని భార్యకు ప్రభుత్వ విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం అందించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించే దుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో కోదురుపాక సతీష్ సంకెనపల్లి, నిమ్మ దేవేందర్, నిమ్మ సుమన్, వడకాపురం అశోక్, సతీష్ గంటయి రమ,దాసరి రజిత సునీత , విజయలక్ష్మి, సత్యవతి, స్రవంతి, శ్రీదేవి ,గుండేటి మహేందర్, బూట్ల రమేష్ బూట్ల శ్రీనివాస్ ,సిరిపురం రాజేందర్ ,పోతు లక్ష్మణ్ ,గొల్లె ప్రశాంత్,ఎండి మైనుద్దీన్, మధు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియంను కలిసిన కాంగ్రెస్ నేతలు



వాస్తవం:ధర్మసాగర్

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ అభివృద్ధి ప్రదాత వల్లపురెడ్డి రాం రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని గురువారం హనుమకొండ లోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా నారాయణగిరి గ్రామంలోని సమ్మక్క –సారలమ్మ ఆలయం వద్దకు సీసీ రోడ్డు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేసి ఎమ్మెల్యే కడియంను కలిశారు. అలాగే ముదిరాజ్ కమ్యూనిటీ హాలు అభివృద్ధి కోసం నిధుల మంజూరు కోసం ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదన అందించారు. కాగా ఎస్టిమేషన్ అభివృద్ధి కార్యక్రమాలకు రెండు నెలల్లో నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కడియం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియంను గ్రామ అభివృద్ధి ప్రదాత వల్లపురెడ్డి రాం రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాషబోయిన రాజయ్య, మాజీ సర్పంచ్ బుద్దె రమేష్, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, రామన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణపూర్‌లో ఘనంగా మే డే





**వాస్తవం : క్యాతన్ పల్లి**

రామకృష్ణ పూర్ పట్టణంలోఐ ఎన్ టి యూ సి, సి, పి, ఐ, పలు ఏరియాల లో పలువురు నాయకులు జెండా ఆవిష్కరించి, మేడే సందర్భంగా కార్మికుల హక్కుల కోసం ప్రాణాలు అర్పించిన కార్మికులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు ఐ ఎన్ టి యూ సి సెంట్రల్ కమిటీ మెంబర్ తేజవత్ రాంబాబు, రామడుగు లక్ష్మణ్, గాండ్ల సమ్మయ్య, లు మాట్లాడుతూ మానవ నాగరికత అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత్ ప్రాధాన్యమైనది.వారి శ్రమ పట్టుదల అంకితభావమే సమాజ అభివృద్ధికి మూల స్తంభం, కార్మికుల హక్కుల సాధనకు చారిత్రాత్మకంగా రూపుదిద్దుకున్న ప్రత్యేక దినం మేడే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటి సభ్యులు తేజవత్ రాంబాబు, సంఘ బుచ్చయ్య, చంద్రగిరి ఎల్లయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, ఆకుల రాజన్న,మెట్ట సుధాకర్, మేకల రాజయ్య,ఏరియా సెక్రటరీ బత్తుల వేణు, సి, హెచ్, పి,ఫిట్ సెక్రటరీ శనిగరపు రామన్న, సివిల్ ఫిట్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్,గోపి, మల్యాల బాలకృష్ణ, గంగయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్,గోపు రాజం, రామకృష్ణ, భాస్కర్,రామ్ సాయి, మహిళ నాయకురాళ్లు పుష్ప, సునీత, శారద, కార్మికులు, పాల్గొన్నారు.



# బీజేపీ శ్రేణుల సంబరాలు

**వాస్తవం:వేములవాడ**

అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి తోనే దేశంలోని జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లి కార్జున్, గుడిసె మనోజ్,అన్నం నర్సయ్య,మహంకాళీ శ్రీను, గంటి కనకయ్య, బిళ్ళ కృష్ణహరి, జవ్వాజి శేఖ ర్నామాల శేఖర్, కోరేపు నరేష్ రేగుల శ్రీకాంత్, గడ్డమి ది శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్,, వివేక్ రెడ్డి, నేరెళ్ళ సా యి, మంత్రి రమేష్, పొత్తూరి వెంకటేశ్ రఘుపతి, హరీష్ గౌడ్,యశ్వంత్,బుర్ర మనీష్,తడుక రాజు పాల్గొన్నారు.

# బాటసారులకు బాసటేది?

**మొక్కలు నాటడానికి దిక్కు లేదు**

**రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్నాయని**

**హరితహారం చెట్లు తొలగించిన రోడ్డు కాంట్రాక్టర్**





**వాస్తవం : చిగురుమామిడి:**

మండే ఎండలకు ఏదో ఒక చెట్టు నీడ దొరికి సేదతీరుతే ఎండ వేడికి ప్రాణం తిరిగి వచ్చినట్ల వుంతుంది. అందుకే ప్రకృతిలో వృక్షాల ప్రాధాన్యత ఎంత ప్రాముఖ్యతనిస్తుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇందుర్తి, హుస్నాబాదుకు దాదాపు పది గ్రామాల ప్రజలు హుస్నాబాద్ ఇందుర్తికి వివిధ కార్యాలయాలు,వాణిజ్య పనులు, వ్యాపార పనులకు,కూలి పనులకు,విద్యార్థులు చదువులకు నిత్యం వందల మంది ప్రయాణిస్తుంటారు.2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం హుస్నాబాద్ ఆరెపల్లి నుండి ఇందుర్తి వరకు 16 కిలోమీటర్లు రహదారి మంజూరు చేయగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఇక కొన్ని గ్రామాలను కలుపుతూ దాదాపు రహదారి పనులు పూర్తి దశకు చేరుకున్నాయి. ఇందుర్తి నుండి బొల్లోనిపల్లె,నవాబుపేట కొండాపూర్ గ్రామాలను కలుపుతూ రోడ్డు పనులు చేస్తుండగా రోడ్డు పక్కన ఉన్న హరితహారం చెట్లు అడ్డుగా ఉన్నాయని రోడ్డు కాంట్రాక్టర్ చెట్లు తొలగించారు,దాదాపు పనులు పూర్తయినా రోడ్డు పక్కన మొక్కలు నాటే నాథుడే కరువయ్యాడు.ప్రతీ ఏడు ప్రభుత్వం హరితహారంలో మొక్కలు నాటడానికి అనేక నిధులు ఖర్చు చేస్తున్నప్పటికి రోడ్డు కాంట్రాక్టర్ చెట్లను తొలగించడంతో రోడ్డుపై ఈ వేసవిలో ఎండలో ప్రయాణిస్తున్న బాటసారులు ఎండ వడగాలులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అసలే ఈ వేసవిలో ఎండలు మండుతున్నాయి 40 నుండి 45 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.కానీ రహదారిలో ప్రయాణిస్తున్న బాటసారులకు కాస్తా సేదదీరడానికి చెట్లు లేకపోవడంతో ప్రయాణాలను వాయిదాలు వేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.భవిష్యత్ దృష్ట్యా రోడ్డు పక్కన ఇప్పటికైనా మొక్కలు నాటి బాటసారులకు ఉపయోగంగా ఏర్పాటు చేయాలని బాటసారులు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మనోహరాబాద్‌లో మేడే



**వాస్తవం:మనోహరాబాద్:**

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి ఐటీఎల్ పరిశ్రమ,రామాయిపల్లి ఇండస్ మెడికేర్ పరిశ్రమ,టోల్ ప్లాజా కార్యాలయం వద్ద గురువారం కార్మిక దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూనియన్ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,మండల మైనారిటీ అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా,నాయకులు మద్దూరి నాగరాజు గౌడ్,నరేన్ రెడ్డి,ధర్మేందర్,గణేష్ గౌడ్,యూనియన్ జనరల్ సెక్రటరీలు రఘుపతి, అజార్,అప్సర్, రమేష్, తూప్రాన్ మాజీ ఎంపీపీ స్వప్న వెంకటేశ యాదవ్, యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి ఒక్కపూటైన ఆహారం అందిద్దాం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



**వాస్తవం: వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1469 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటి అన్నదాతలుగా రాపెల్లి తిరుమలేష్ కుటుంబ సభ్యులు, ఎర్రం రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా గణాచారి మఠం శైలజ సాంబశివు , దేవరాజు ఉమ- బాలచందర్ రాజు , రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ- శరత్ చంద్ర , శిరీష- సాయి చంద్ర , శర్వాణి- రవిచంద్ర , హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ పొలాస రాజేందర్ సగ్గు రాహుల్ పాల్గొన్నారు.



# హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో మేడే



**వాస్తవం : బెల్లంపల్లి అర్బన్**

బెల్లంపల్లి పట్టణంలోని మెయిన్ సింగరేణి స్టోర్ దగ్గర హెచ్ ఎమ్ ఎస్ ఆధ్వర్యంలో మేడే హతావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ ఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.ఓజియర్, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. గౌస్‌లు మాట్లాడుతూ.. చికాగో అమరుల రక్తంతో తడిసిన ఎర్ర జెండా వల్లనే ఎనిమిది గంటల పనిదినం చట్టంగా మారిందని అన్నారు.కానీ బ్రిటిష్ ఇండియా హయంలో ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ వైస్రాయ్ కౌన్సిల్ మెంబర్ గా కార్మికులకు ఎనిమిది గంటల పని దినం, అనేక కార్మిక హక్కులు చట్ట బద్ధం చేసిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అదేపు మహేష్,అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు



**వాస్తవం: వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)**

వేములవాడ పట్టణ కేంద్రంతో పాటు వేములవాడ నియోజకవర్గంలోని మండల కేంద్రంలో గురువారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా గద్దె వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపేట గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సంఘటిత భవన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మేడ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కార్మిక సంఘం నేతలు బొడ్డు రాములు, సామల్ల ప్రతాప్, నమ్మిలకొండ ఎల్లయ్య, కార్మికులు, కర్షకులు, పాల్గొన్నారు.

# గ్రూప్ ప్రశాంత పరీక్షలకు కృషి చేసిన వారికి అభినందనలు



**వాస్తవం: సిరిసిల్ల**

గ్రూప్-1, గ్రూప్-3 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రసంశ పత్రాలు అందజేశారు. జిల్లాలో గ్రూప్-1,గ్రూప్-3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నోడల్ అధికారి అధనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ లకు అప్పటి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రశంస పత్రాలను అందజేశారు.

# ఆర్జి 2 ఏరియాలో ఘనంగా మే డే

**వాస్తవం:8వ కాలనీ**



ఆర్జి 2 ఏరియాలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.డివిజన్‌లోని అన్ని మైన్స్, డిపార్ట్మెం ట్లలో, యూనియన్ ఆఫీస్,ఏరియాలోని కేకే నగర్, షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా,షిర్కె బస్టాండ్,సంతోష్ నగర్,పోతన కాలనీలలో ఎర్రజెండాలను ఎగరవే శారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలో శాంసన్,సాంబశివరావు,వైస్ ప్రెసిడెంట్ అన్వారావు, కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, బ్రాంచ్ నాయకులు,అవును రవి కుమార్,మామిడి మహేందర్,సీనియర్ నాయకులు,కొండ్ర సత్యనారాయణ, పుల్లయ్య,చొప్పరి శంకర్, అన్ని మైన్స్ పిట్ సెక్రటరీలు బొంత రాజు,మోట పలుకుల మహేందర్,సెగ్గం శంకర్, తాళ్లపల్లి నారాయణ, కుమారస్వామి,నాగుల శ్రీనివాస్, రాజిరెడ్డి, రాజ సాగర్, సి హెచ్.మహేందర్ , నరసయ్య,నాయకులు,అల్లి రమేష్,జనగామ సతీష్, రాజ కుమార్,రోహిత్ రెడ్డి, రాకే ష్,ఆంజనేయులు,సాగే కృష్ణ, ఇమ్రాన్ పాషా, అక్రమ్, పోషం,సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చర్లలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

**సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ**

**చర్ల : వాస్తవం**



మండలంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. సిపిఐ గ్రామ శాఖ అడ్డాలో సిపిఐ, ఏఐటియుసి,అనుబంధ ప్రజా సంఘాలు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, డీజే సిస్టంతో ఆనందాలతో నిర్వహించారు. ఐక్యంగా ఉంటేనే కార్మిక సంఘాలు బలోపేతం అవుతాయని దాని ద్వారా రాష్ట్ర, కేంద్రంలో కార్మిక హక్కులను సాధించగలమని అడ్డగర్ల తాతాజీ తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా. సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎగరవేశారు. అనంతరం. ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి గుంజి మాల్యాద్రి ఏఐటియుసి . పథకాన్ని ఎగరవేశారు. అనంతరం. చర్ల బస్టాండ్ వద్ద. ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి నూక పోతయ్య ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని. ఏఐటియుసి. అరుణ పతాకాన్ని పింగళి రాము. ఎగరవేశారు. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని. సాయిల తిరుపతిరావు ఎగరవేశారు. అనంతరం. మెయిన్ సెంటర్లో. గల హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటియు సి పథకాన్ని. రవి ఏక య్య ఎగరవేశారు. అలాగే తిప్పాపురంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని నూప మోతిర్ ఎగరవేశారు. పెద్ద మసలేరు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని పాలవంచ రామారావు ఎగరవేశారు. నాయక కొత్తూరు బెస్ట్ కొత్తూరులో. పాలెం సత్యనారాయణ. మునిగిల రామారావు ఎగరవేశారు. తేగడలో. ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని. కోడి రెక్కల రాజారావు ఎగరవేశారు. తేగడలోని ఏఐటియు సి పతాకాన్ని. వాసం నాగేశ్వరావు ఎగరవేశారు. కుదునూరులో ఏర్పాటు చేసిన రుణ పథకాన్ని కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణలు ఎగరవేశారు. కలివేరులు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని నాని పెల్లి భద్రం మల్లం నాగేశ్వరరావు ఎగరవేశారు. ఏఐ టీయు సీ అరుణ పథకాన్ని. ఉప్పులూరు రాంబాబు ఎగరవేశారు ఈ. యొక్క. మేడే ఉత్సవాల ప్రదర్శన. భారీ ఎత్తున. చర్ల నలుమూల. నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ నాయకులు. జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల మండల కార్యదర్శి రూప పోతయ్య.నూప తిరుపతిరావు పాలవంచ రామారావు పాలెం సత్యనారాయణ మునిగిల రామారావు కోడి రెక్కల రాజారావు మల్లన్న నాగేశ్వరరావు నాని పెల్లి భద్రం కట్టం నాగేశ్వరరావు ఉప్పులూరి వెంకట నరసమ్మ ఉప్పులూరి నాగరాజు సిరిగిరి దుర్గారావు కోటి ముచ్చర్రావు చల్లా లక్ష్మీనారాయణ గుంజి మాల్యాద్రి సాయిల్ తిరుపతిరావు సంబారి నాగేశ్వరరావు అనిల్ రాజేష్ వెంకట్రావు సత్యనారాయణ ఆది నారాయణ రవి ఏకయ్య రాము నరసింహారావు రమణయ్య మహేష్ తేజ.. బిల్డింగ్ వర్కర్స్. హమాలి వర్కర్స్ పెయింటింగ్ వర్కర్స్. యూనియన్ల నాయ కత్వం. సిపిఐ నాయకత్వం పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముమ్మరం చేయాలి

**సిపిఎం నేత బొట్ల చక్రపాణి**

**వాస్తవం: వరంగల్ ఆర్ సి**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కోరుతూ మేడే స్ఫూర్తిని ఆధారంగా చేసుకుని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. బుధవారం సీఎస్ఐ కాలనీలో రౌత్ మనోహర్ స్మృతిస్థూపం వద్ద మేడే సందర్భంగా పార్టీ జెండాను సిపిఎం నాయకులు బొచ్చు కళ్యాణ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చక్రపాణి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా నూతన కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 29 చట్టాలను కేవలం నాలుగు కోడుల్లో విలీనం చేసి, కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోటీ ధరల పెరుగుదలతో ప్రజలపై భారమవుతున్న పరిస్థితిని



ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడంతో జాతీయ సంపద కొద్ది మంది కార్పొరేట్ కంపెనీల చేతికి చేరుతున్నదని ఆరోపించారు. ముఖ్యంగా అంబానీ, అదానీలకు లాభం చేకూరేలా కేంద్రం విధానాలు అమలు చేస్తోందని వ్యాఖ్యానించారు.ఎర్రజెండా పరిరక్షణకు ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొచ్చు ప్రశాంత్, ఈశ్వర్, రాంబాబు, సతీష్, సమ్మక్క, సరోజన పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడుదాం

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్**

**వాస్తవం : సిరిసిల్ల**

మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడుదామని, మే నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు భాగస్వాములు కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ పిలుపునిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్లలో ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలో లేబర్ అడ్డా వద్ద , రైతు బజార్ వద్ద , మున్సిపల్ ఆఫీస్ వద్ద , సివిల్ హాస్పిటల్ వద్ద , నెహ్రూ నగర్ , చంద్రంపేట , గణేష్ నగర్ , బివై నగర్ ఏరియా లలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. మేడే అమరవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించి బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా హాజరైన కూరపాటి రమేష్ మాట్లాడుతూ ...మేడే అమర వీరులు సాధించిన హక్కులను నేటి కేంద్ర బిజెపి సర్కార్




హరించి వేస్తుందని, ఆ హక్కుల రక్షణ కోసం మే 20న జరుగు సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాల కార్మికులు , కష్టజీవులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమాలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ , మూషం రమేష్ , అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , మిట్టపల్లి రాజమల్లు , రాపెల్లి రమేష్ , నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం , కుమ్మరి కుంట కిషన్ , గుండు రమేష్ , కుడిక్యాల కనకయ్య , బెజుగం సురేష్ , ఎక్కల్దేవి జగదీశ్ , ఉడుత రవి , బాస శ్రీధర్ , స్వర్గం శేఖర్ , సుల్తాన్ నర్సయ్య పాల్గొన్నారు.

# మృత్యువుతో ఓటమి.. చదువులో గెలుపు



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

మృత్యువుతో ఓటమిపాలైన పదవ తరగతి విద్యార్థిని పరీక్షల్లో గెలుపొందింది.పది రోజుల క్రితం మరణించిన బాలిక పదవ తరగతి పరీక్షల్లో ఫస్ట్‌గా నిలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెం దిన ఆకుల నాగచైతన్య (15) అనే బాలిక అదే గ్రామం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువు తోంది.ఏప్రిల్ 17న అనారోగ్యంతో నాగచైతన్య మరణించింది. బుధ వారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 510 మార్కు లు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచింది.ఈ విషయం తెలు సుకుని బాలిక తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

## శంకరపట్నం తహసిల్దార్‌గా రమేష్ బాబు



**శంకరపట్నం : వాస్తవం :** కరీంనగర్ జిల్లా శంకర పట్నం తహసీల్దారుగా గట్ల రమేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంట తహసిల్దార్‌గా పని చేస్తున్న రమేష్ బాబు శంకరపట్నం బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబుకు రెవెన్యూ సిబ్బంది శుభా కాం క్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ బత్తుల భాస్కర్ హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

# మేడే వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం కచ్చితంగా పెట్టాలి

**సమతా సైనిక దళ్ నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

**వాస్తవం : రామగుండం :**

కార్మికుల బాంధవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేడే వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని కచ్చితంగా పెట్టాలని సమతా సైనిక రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గురువారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో 139 వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్షల్ దుర్గం నగేష్ పాల్గొని చికాగో అమరులకు జోహార్లు అర్పించి మేడే నుద్దేశించి మాట్లాడారు. దేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన లేకుంటే ఈ దేశంలో కార్మిక చట్టాలే లేవని, అంబేద్కర్ చేసిన కృషి,



త్యాగాలను మేడే సందర్భంగా దేశ కార్మికలోకం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, డీజే ఎఫ్ జర్నలిస్టు గూడూరు లవన్ కుమార్ జిమ్మిడి శాంతి కుమార్, దుర్గం వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# మేడే జెండా ఆవిష్కరణ



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

మేడే సందర్భంగా చెన్నూరు పట్టణంలో మేడే జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీ యు మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు తగరం వెంకటే ,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు వెంకటి , తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు మాసాని రమేష్, ఆదిల్, అఖిల్ హమాలి యూనియన్ మండల అధ్యక్షుడు రాసపాక రాజేష్, పిడిఎస్యు మండల అధ్యక్షులు తగరం వెంకటేష్ , నాగేష్, చెన్నూరు స్వామి, ఎగుడ సాయి, సతీష్, కార్మిక సభ్యులు హాజరయ్యారు.

# కుల గణనకు తెలంగాణయే మోడల్

**గీకుర్ రవీందర్**

**వాస్తవం : చిగురుమామిడి:**

జనాభా లెక్కల్లో కుల గణన కూడా చేపట్టాలని కేంద్ర కెబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని చిగురు మామిడి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ స్వాగతిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో గీకుర్ రవీందర్ మాట్లాడుతూ దేశంలో కులాల జనాభా తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల్లో కుల గణన ప్రధానాంశంగా ప్రచారం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ నిర్ణయం తీసు



కోగా అదే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయన్నారు. కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి మేరకు ఎట్టకేలకు కుల గణన చేపట్టడం హర్షనీయమని అన్నారు.ఇది కాంగ్రెస్ పార్టీతో పాటు బీసీ సంఘాల పోరాట ఫలితమన్నారు. ఈ సమావేశములో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్,బీసీ సంఘ నాయకులు పెసరు శ్రీనివాస్,పోతర్ల శివాంజనేయులు,చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాల రాస్తున్న కేంద్రానికి గుణపాఠం చెప్పాలి

**పాలడుగు భాస్కర్,డిజి నర్సింగ్ రావు**



**వాస్తవం : ఉప్పల్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా,ఉప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా వాడవాడలా సిపిఎం పార్టీ సిఐటియు ఆధ్వర్యంలో, చిల్కా నగర్,ఉప్పల్ రామంతపూర్,హబ్సిగూడ,ఉప్పల్ పారిశ్రా మిక వాడలలో జెండా ఆవిష్కరణలు చేశారు. ఉప్పల్ సిఐ టియు ఆఫీసులో రాష్ట్ర నాయకులు డిజి నర్సింగ్ రావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా, సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి పాలడుగు భాస్కర్,డిజి నర్సిం గ్ రావు మాట్లాడుతూ, కార్మిక హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి సత్యం,కార్యదర్శివర్గ సభ్యురాలు కే రవి,ఎం వినోద,సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ అశోక్,జె చంద్రశేఖర్,సిఐటియు నాయకులు జి శ్రీనివాసులు,జె వెంకన్న,గణేష్,ఉప్పల్ సర్కిల్ నాయకులు ఎండి గౌస్,జై లలిత, ఊర్మిళ, నాగ రాజు,వై వెంకటేశ్వర్లు,ఏం అశోక్ రెడ్డి,స్వామి, భీష్మ,చారి,శేషు,వెంకటేష్, పట్టాభి రామయ్య, గంగారాం మధు,శేఖర్, హీరోలాల్ యాదయ్య పాల్గొన్నారు.

## ఐదు శాతం రిబేట్‌తో ఇంటి పన్ను ఈనెల ఏడు వరకు పొడిగింపు

**వాస్తవం:పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 36 వార్డు ప్రజలకు తెలియజేయునది ఏమనగా మీయొక్క ఇంటి పనులు ఐదు శాతం రిబేట్‌తో ఈనెల 7 వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పొడిగించినందున పెద్దపల్లి పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

**కాగజ్ టౌన్ ఎస్ హెచ్ ఓ కె. ప్రేమ్ కుమార్**

**వాస్తవం : కాగజ్ నగర్ టౌన్**
కొమ్మరం బిం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ పట్నం ఎస్ ఎచ్ ఓ గా కె ప్రేమ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు .పరిసర ప్రాంతాలలో గత నెల 23న మల్టీ జోన్ 1 ఐజీపీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి బదిలీల ఉత్తర్వులు జారీ మేరకు. కాగజ్ నగర్ టౌన్ ఎస్ హెచ్ ఓ గా కె. ప్రేమ్ కుమార్‌ని నియమించారు. ఇంతకుముందు ఉన్న ఎస్ హెచ్ ఓ పి రాజేంద్ర ప్రసాద్‌ను రామగుండం పోలీసు కమిషనరేట్ కి బదిలీ చేయగా... రామగుండం పోలీసు కమిషనరేట్ మంచిర్యాల సీఎస్బీ 2 సీఐ ప్రేమ్ కుమార్ కాగజ్ నగర్ టౌన్ ఎస్ హెచ్ ఓ గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి కాగజ్ నగర్ టౌన్ ఎస్ హెచ్ ఓ గా కె. ప్రేమ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గురువారం కాగజ్ నగర్ టౌన్ పోలీసు స్టేషన్ లో జర్నలిస్టుల సమావేశంలో మాట్లాడారు... అక్రమంగా రవాణా, దందాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంటుందన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై జాగ్రత్తలు ఉండాలన్నారు. దొంగతనాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని కాగజ్ నగర్ టౌన్ ఎస్ హెచ్ ఓ కె. ప్రేమ్ కుమార్ తెలిపారు. నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సట్కా మాట్కా జూదం ఆడేవారిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. రౌడీ షిటర్లు ప్రజలను ఇబ్బంది గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని టౌన్ ఎస్ హెచ్ ఓ కె. ప్రేమ్ కుమార్ హెచ్చరించారు... మత విభేషాలు, రెచ్చగొట్టే సోషల్ మీడియాలో పెట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి ఇష్టంవచ్చినట్లు రోడ్లుపై గొడవలు సృష్టించిన వారిని బైండోవర్ చేసి పోలీసు స్టేషన్ కి తరలిస్తామన్నారు. రౌడీ షిటర్లల్లో మరుపు రాకపోతే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు... మద్యం సేవించి మహిళలపై వేధింపులకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలను వేధింపులకు గురి చేస్తే వారిపై కఠిన వ్యవహరిస్తామన్నారు. రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు.. ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానన్నారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా తామను నేరుగా కలవచ్చన్నారు. ప్రజలకు అత్యవసరం ఉంటే డయల్ 100 కాల్ చేయాలన్నారు. లేదా




కాగజ్ నగర్ టౌన్ పోలీసు స్టేషన్ కి నేరుగా వచ్చి సంప్రదించాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య లపై పరిష్కరిస్తామన్నారు. శాంతి భద్రతల ఆటంకం కలిగించే ఎంతటివారైనా ఉపేక్షించెంది లేదన్నారు కాగజ్ నగర్ టౌన్ ఎస్ హెచ్ ఓ కె. ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. టౌన్ ఎస్ హెచ్ ఓ వెంట టౌన్ ఎస్సై సుధాకర్ , ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు రాజు, నాగ రాజు , సత్యనారాయణ, పురుషోత్తం, హోంగార్డు బాలరాజు తదితరులు ఉన్నారు.

# దేశానికి ఆరోగ్యమైన యువతనే రక్ష

**ఎమ్మెల్సీ వాణి దేవి**

**వాస్తవం : సైదాపూర్ :**
డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో భాగంగా మొదటి రోజు గురువారం మండలంలోని వెన్నంపల్లి, లస్మన్నపల్లి, సోమారం, బూడిదపల్లి, ఆరెపల్లి, ఎక్లాస్పూర్, దుద్దెనపల్లి గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర స్వశక్తి మహిళల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. దుద్దెనపల్లిలో జరిగిన డ్రగ్స్ అవగాహన సభలో ఎంఎల్సి వాణి దేవి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామి వివేకానంద పేర్కొన్నట్లుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆరోగ్యమైనటువంటి యువత పైనే ఉందన్నారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజుగుర్, సుఖదేవ్ లను నేటి యువత ఆదర్శంగా తీసుకుని స్వాతంత్ర్యంగా ఎదుగుతూ దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పేర్కొన్నారు. యువత మత్తుకు మద్యానికి ఇతర చెడు వ్యసనాలకు బానిసలై అర్ధాంతరంగా చనిపోవడం, రాను రాను దేశంలో యువత యొక్క సంఖ్య గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత లేని దేశం వృద్ధాప్యంతో ఉన్న ముసలి వాళ్ళతో సమానమని, శత్రుదేశాలకు అవకాశం కల్పించిన వాళ్ళం అవుతామన్నారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్క వారసులమైన మహిళలుగా మన పిల్లలను చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, డ్రగ్స్ లాంటి మత్తు మహమ్మారిని మన గ్రామాల్లోకి రాకుండా పోరాటం చేసి యువతను కాపాడడంతోపాటు దేశం యొక్క సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మహిళ లోకానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి, జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ ఛైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, జేఏసీ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, ఎదులాపురం తిరుపతి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, పాక్స్ ఛైర్మన్స్ బిల్లా వెంకట్ రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచులు సోమారపు రాజయ్య, కొత్త రాజిరెడ్డి, తాటిపల్లి యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మట్టెల రవీందర్, సంతోషి మాత మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్ము రజిత, జేఏసీ భీమదేవరపల్లి మండల మహిళ నాయకురాలు గాండ్ల పద్మ, ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి, బీసీ సంఘం నాయకులు వేముల జగదీష్, పెట్టం కుమారస్వామి, తాళ్లపెల్లి ఆశీర్వాదం, తాళ్లపెల్లి ప్రభాకర్, ఆడేపు రాజేందర్, హరీష్, వీరన్న, సీసీలు అనపురం రమేష్, ఆర్. పర్శరాములు, విఓఏ లు జుబేదా, శ్రీలత, సరిత, రమ, యాదలక్ష్మీ, హేమలత, హైమావతి, సునీత, విఓ అధ్యక్షులు రజిత, రాజ్యలక్ష్మీ, కీర్తన, ఫౌజియా, మానస, స్వశక్తి సంఘాల లీడర్లు, సభ్యులు గ్రామస్థులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను 5% రిబేట్‌లో జమ్మికుంట ప్రథమ స్థానం

**పలువురి ప్రశంసలు.. మూడు కోట్ల నిధులు మంజూరు**

**జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ ఏం డి ఆయాజ్**

**వాస్తవం : జమ్మికుంట :** తెలంగాణ రాష్ట్రం ప్రతి సంవత్సరం మాదిరిగా ఏప్రిల్ నెలలో 5 శాతం రిబేట్ కేటాయించడం జరిగిం దని, అందులో భాగంగా 13 కార్పొరేషన్ లతో కలుపుకొని, 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయా జ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వయం గా కొంత మంది బిల్ కలెక్టర్ లకు, వార్డు ఆఫీసర్ లకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించడంలో మక్కువ చూపడం, మన జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలుసుకొని ఆస్తి పన్ను చెల్లించడం హర్షణీయమన్నారు. తెలంగాణలో సైతం ఆస్తి పన్ను మొదటి సరిగా 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గతంలో ఆస్తి పన్ను వసూళ్లలో సైతం మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఇప్పుడు 5% రిబేట్ లో ఆర్ ఐ, ఆర్ ఓ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ప్రజలకు ఆస్తి పన్ను వసూళ్లపై వ్యక్తిగతంగా కలిసి వారికి పన్నులు చెల్లించడంలో లాభాలు వారికి క్లుప్తంగా వివరించి, ఆస్తి పన్ను వసూలు చేశారని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో మొదటి స్థానం సాధించ డం పట్ల సీ.డి.ఏం.ఎ. పలువురు ఫోన్‌లో అభిందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను నేడు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృ ద్ధికై మూడు కోట్ల రూపాయల నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజే యనున్నట్లు ఆయన తెలిపారు. ఇంత గొప్ప స్థానాన్ని అధిరోహిం చడానికి సహకరించిన, మాజీ ప్రజా ప్రతినిధులకు, మీడియా




మిత్రులకు, పట్టణ ప్రజలకు, వర్తక, వ్యాపా రస్థులకు, మున్సిపల్ ఆర్.ఐ., ఆర్.ఓ., అధికారు లకు, వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం ఎన్నిక

**వాస్తవం: సిరిసిల్ల**
డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం ఎన్నిక చేశారు. డి టి ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అవురం సుధా కర్ రెడ్డి, వంగ తిరుపతిలు ఏకగ్రీవ ఎన్నికై య్యారు.డి టి ఎఫ్ వార్షిక కౌన్సిల్ సమావేశం లో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్య క్షులుగా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణ పూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సుధా కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చందుర్తి మండలు ఎన్గల్ ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న వంగ తిరుపతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ 4వ వార్షిక కౌన్సిల్ సమావేశం లో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఎన్నికల అధికారిగా పాల్గొని కౌన్సిల్ సభ్యులందరి ఆమోదంతో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు. డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సలావుద్దీన్, ఎంసుజాత, టి సురేష్, కార్యదర్శులుగా ఎంవిష్ణుప్రసాద్, కారంపూరి రాజేశం, ఎంచక్రపాణి, ఆడెపు గణేష్, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎరాజేశ్వర్ రావు, వై ఉమా రాణి,.బూర సదానందం, ఎ శంకర్, దొంతుల శ్రీహరి, గుర్రం కృష్ణారెడ్డి, ఆర్ రామేశ్వర్ రెడ్డి, ఎర్రసత్యనారాయణ, గడ్డం లక్ష్మారెడ్డి, ఆడెపు రాజేశం, ఆర్ నర్సయ్య, ఆడిట్ కమిటీకన్వీనర్ గంప రాజేందర్, సభ్యులుగా సిహెచ్ రవిందర్, ఆర్ ఎల్లయ్య,



అకడమిక్ సెల్ కన్వీనర్ గా జి కృష్ణారెడ్డి, సభ్యులుగా వి ప్రేమ్ సాగర్,సిహెచ్ అరుంధతిలను ఎంపిక చేశారు.ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు డి టి ఎఫ్ ఉద్యమిస్తుందని సంయుక్తంగా ప్రకటించారు.

# 'మే' డే సందర్భంగా సింగరేణిలో మహిళా కార్మికులకు ఆటల పోటీలు



**వాస్తవం : తాండూర్**
ప్రతీరోజు కష్ట పడే కార్మికులకోసం ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరంలో ఒక రోజును కార్మికుల కోసం కేటాయించి వారి గౌరవ సూచికగా ఆ రోజు సెలవు దినంగా ప్రకటిస్తారు.ఆ రోజే మే 1 తేదీ.దీనినే కార్మికుల దినోత్సవం అంటారు. ఈ కార్మిక దినోత్సవంను పురస్కరించుకొని బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి ఏరియా వర్క్ షాప్ లో మహిళా కార్మికులకు ఆటా పోటీలో నిర్వహించరూ. ఈ పోటీలలో మహిళా కార్మికురాళ్ళు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు . ఈ పోటీలో భాగంగా గెలిచిన వాళ్లకు బహుమతి కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్యూరిటీ ఎస్ తిరుపతి ఉపాధ్యక్షులు బాయ మొగిలి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్ కైరిగూడ ఫిట్ సెక్రెటరీ మారం శీను ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ అశోక్ వర్క్ షాప్ కార్మికులు పాల్గొన్నారు.

# వెన్నంపల్లి,ఆరెపల్లిలో మేడే



**వాస్తవం : సైదాపూర్**
సైదాపూర్ మండలం వెన్నంపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో పంచాయితీ కార్మికులు శుక్రవారం మేడే పురస్కరించుకొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సైదాపూర్ మండల అధ్యక్షుడు మొలుగూరి ప్రేమ్ కుమార్, పైడిపల్లి కుమారస్వామి, మొలుగూరి రవీందర్, మొలుగూరి తిరుపతి, మొలుగూరి సదయ్య, మాతంగి సదయ్య పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటాల్లో నుంచి పుట్టిందే మే డే



**వాస్తవం :హుస్నాబాద్**
హుస్నాబాద్ పట్టణ హమాలీ కార్మిక సంఘాలను, పలు కార్మిక సంఘాలను కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మేకల వీరన్న యాదవ్, బిఎస్పీ పార్టీ హుస్నాబాద్ ఇంచార్జి, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కలిసి గురువారం మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. వాళ్లు మాట్లాడుతూ కార్మికుల పోరాటాల్లో నుంచి పుట్టింది మే డే, సర్వసంపదలు సృష్టించింది కార్మిక వర్గం శ్రమజీవులు, ప్రపంచవ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాలు మెడలు వంచి పని గంటల హక్కును సాధించారు. బానిసల వలే పనిచేశారు, కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటలు వరకు పని చేసేవారు, మే డే స్ఫూర్తితో 8 గంటల పని దినము సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య నాయక్, బూరుగు కృష్ణస్వామి, పచ్చిమట్ల శ్రీకాంత్, మౌటమ్ సారయ్య, శివపురం చంద్రయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# కొమిరె వెంకన్నకు డాక్టరేట్



**వాస్తవం :బయ్యారం**
ప్రముఖ ప్రజాకవి, సాహితీ వేత్త, సామాజిక ఉద్యమకారుడు కొమిరె వెంకన్న అలియాస్ సాకీ వికాస్ కు డాక్టరేట్ దక్కింది, సాకీ వికాస్ పేరుతో సాహిత్య, కళారంగంలో చేసిన కృషికి ఈ అరుదైన డాక్టరేట్ పురస్కారం లభించింది,,న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ , హైదరాబాద్ ( ఆఫిలేటెడ్ కాలిఫోర్నియా యుఎస్ఏ)వారి చే ఏప్రిల్ 30 న హైదరాబాద్ లోని రవీంద్ర భారతీ లో యూనివర్సిటీ యాజమాన్యం మరియు సెలెక్షన్ బోర్డు సభ్యుల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు,, ఉమ్మడి ఖమ్మం జిల్లా నేటి మహబూబాద్ జిల్లాలో మారుమూల ఏజెన్సీ వెనుకబడిన కుగ్రామమైన బయ్యారం( ఇర్సులాపురం)లో నిరుపేద దళిత కుటుంబంలో కొమిరే ఎల్లమ్మ , చంద్రయ్య లకు మొదటి సంతానంగా పుట్టి బాల్య దశ నుండే అనేక ప్రజా సామాజిక ఉద్యమాలలో పాల్గొని సాహిత్య కళా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను స్థాయిని స్థానాన్ని ప్రజల పరచుకున్న కొమిర వెంకన్న ( సాకీవికాస్ ) కు డాక్టరేట్ పురస్కారం రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు, శ్రేయోభిలాషులు ,అభిమానులు ఆనందహర్షతిరేకాలు వ్యక్తం చేశారు, మరిన్ని అవార్డులు, రివార్డులు భవిష్యత్తులో తీసుకోవాలని , మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కాంక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**

**వాస్తవం :కాసిపేట**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా కార్యకర్తలు కాసిపేట మండలంలోని అన్ని స్థానాలకు పోటీ చేయడానికి సిద్ధం కావాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపు నిచ్చారు. కాసిపేట మండలం ముత్యంపేటలో ఏర్పాటుచేసిన మండల బిజెపి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కులగణ త మ విజయమని ప్రకటన చేసుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ చెప్పే మోడీ, వినేస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీకి ఆ శక్తి సైతం లేదని జాతి ప్రయోజనాల దృష్ట్యా నేడు కులగనన అంశాన్ని ప్రధానమంత్రి స్వీకరించాలని ఆయన అన్నారు దీనివల్ల బీదద బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వంపై పది నెలల కాలంలో ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఇదే మనకు ప్రచార అంశమని ప్రతి ఇంటికి కాంగ్రెస్ వైఫల్యాలను తీసుకుపోయి రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు మండల అధ్యక్షుడు సురాం సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగింది మాజీ ఎమ్మెల్యే అమ్మురాజుల శ్రీదేవి, మండల ఇంచార్జ్ నగునూరి సుధీర్ గౌడ్,నల్లుల సంగీత, సీనియర్ నాయకులు దేవునూరీ సంతోష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి రెడ్డి బాలరాజు, ఉపాధ్యక్షులు పెద్దపల్లి శంకర్, దోమల రామచందర్, బూత్ అధ్యక్షులు విష్ణువర్ధన్ అయిలి సురేందర్, అనిల్ కుమార్, నాగేష్, రమేష్ పవన్ కుమార్ సురేష్ ప్రవీణ్ కృష్ణ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట



**వాస్తవం:మనోహరాబాద్:**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాచారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ హాజరై అమ్మవారికి వడి బియ్యం సమర్పించి,పట్టు వస్త్రాలు అందజేశారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన ముఖ్య అతిథులకు ముదిరాజ్ కులస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్,యువజన పోలిట్ బ్యూరో సభ్యులు లింగ సత్యనారాయణ ముదిరాజ్,మనోహరాబాద్ మండల్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు దాసరి నరేష్ కుమార్ ముదిరాజ్, నాయకులు బస్తీ సత్యనారాయణ, వెంకటయ్య, ఆంజనేయులు,స్వామి, వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# ముప్పై ఏళ్ల సుధీర్ఘ పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ

**పూదరి సత్యనారాయణగౌడ్**

**వాస్తవం:రామగిరి**



ముప్పై ఏళ్ల సుధీర్ఘ పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ అని, జాతి ప్రయోజనాల కోసం పోరాడిన ధీరుడు మంద కృష్ణ మాదిగ అని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ కొనియాడారు.రామగిరి మండలంలోని నాగేపల్లిలో ఎస్సీ వర్గీకరణ అమలును పురస్కరించుకుని బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్,మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఐతే ఏవిధంగా యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని ఒక్క తాటిపైకి తీసుకువచ్చి తెలంగాణను సాధించారో అదే విధంగా మంద కృష్ణమాదిగ సైతం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని (ఎమ్మార్పీఎస్)ను స్థాపించి సుధీర్ఘ కాలం పాటు పోరాటం సాగించి న్యాయ ప్రక్రియ ద్వారా వర్గీకరణను సాధించారని తెలిపారు.అనంతరం బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్‌లాల్ మాదిగ మాట్లాడుతూ... చెప్పులు కుట్టే చేతులతోనే చరిత్ర రాయాలని, రిజర్వేషన్‌లో వర్గీకరణ ద్వారా మాదిగ,59 ఉపకులాలకు న్యాయం లభించిందన్నారు.ఈ సందర్భంగా రామయ్యపల్లెకు చెందిన కన్నూరి అజయ్,నాగేపల్లి తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలుయాదవ్,ఆలయకమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్‌గౌడ్‌లు తమవంతు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తలా రూ.5 వేలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక మంథని డివిజన్ సీని యర్ నాయకులు గద్దల శంకర్,ఊట్ల శ్రీను,పోయిల తిరుపతి,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు యాసం సతీష్,గద్దల ఓదెలు, శనిగరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బయ్యారంలో మేడే



**వాస్తవం :బయ్యారం**

సిపిఐ( ఏం ల్) న్యూడెమోక్రసీ ఐ ఎఫ్ టీ యూ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలో మేడే కార్యక్రమం సందర్భంగా అమరుడు కామ్రేడ్ తుడుం రామన్న స్థూ పంపై తుడుం వీరభద్రం, తెలంగాణ అమరవీరుల స్తూపంపై మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, కాచనపల్లి అమరవీరుల స్థూపం పై కామ్రేడ్ ఊకే పద్మం జెండాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం, వీర బోయిన ఐలయ్య, సంగన్న ,మునీందర్, నాగేశ్వరరావు, యుగంధర్ ,మహేష్, మంగీలాల్,లింగయ్య, చందా అరుణ, సుధాకర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఖన్సాయిపేట ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు

**వాస్తవం:మంథని రూరల్:**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ప్రత్యేక కార్యచరణ ఫలితంగా ఎఫ్ఎల్ఎన్ లో మంచి ఫలితాలు సాధించడంతో దాని కొనసాగింపుగా ప్రభుత్వ పాఠశాలలో వేసవి సెలవులలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది. వలెంటర్స్ ద్వారా విద్యార్థులకు ఆట,పాటలతో సులభంగా విద్యను నేర్పించడం జరుగుతుంది.మంథని మండలం ఆరెంద కాంప్లెక్స్ లోని ఖన్సాయిపేట పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.శ్రీనివాస్ సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించారు.హెచ్ఎం మాట్లాడుతూ వేసవి సెలవులలో ఆరెంద కాంప్లెక్స్ లోని ఖానాపూర్,బట్టుపల్లి, అడవి సోమనపల్లి, నాగపల్లి,వెంకటాపూర్, ఆరెంద పాఠశాల పరిధిలోని అందరూ విద్యార్థులు వినియోగించుకోవాలని తల్లి దండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమములో పిఎస్ హెచ్ఎం సురేందర్, సీఆర్పీ మల్లన్న, వాలంటీర్ స్వరూపలు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితులను ఆదుకొని న్యాయం చేయాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్**

**వాస్తవం : హుస్నాబాద్**



పేదరికంతో అల్లాడుతు ఇటీవల దుబాయ్‌కి వెళ్లి అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో సతమతమై పోతున్న చొప్పరి లింగయ్య 47 అనారోగ్య భారిన పడి అపస్మారక స్థితిలోకి వెల్లిన లింగయ్యను ఇండియాకి రప్పించేందుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నాడు సిపిఐ నేతలతో కలిసి గడిపె మల్లేశ్,చొప్పరి లింగయ్యను పర మా ర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎగ్గోజు సుదర్శన్ చారి, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి పోదిల కనక స్వామి, వంగోజు భాస్కరాచారి, దండుగుల ఎల్లయ్య,దొంతరవేని రజిత, శివరాత్రి మల్లయ్య దొంతరవేని రాజవ్వ పాల్గొన్నారు.

## టైగర్ మహానందికి మే డే శుభాకాంక్షలు తెలిపిన అజ్మీర్ రాజు



**వాస్తవం: జూబ్లీహిల్స్:** జూబ్లీహిల్స్ నియోజక వర్గం లోని తెలుగు చలన చిత్ర పరిశ్రమ కు చెందిన టైగర్ మహానంది(తెలుగు సినిమా పరిశ్రమ ప్రొడక్షన్ మేనేజర్ )కి మే డే సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి మే డే శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర్ రాజు నాయక్.

## వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**వాస్తవం: ఎండపల్లి :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్, అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు మే 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ శిక్షణ శిబిరాన్ని మంజూరు చేసిన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు మంచి శిక్షణ తీసు కొని రానున్న రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరచాలని తెలిపారు ఈ సందర్భంగా డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ కి, అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తటిపర్తి శైలేందర్ రెడ్డి,జగిత్యాల జిల్లా వాలీబాల్ అసో సియేషన్ కార్యదర్శి మారంపల్లి కృష్ణారెడ్డి, మారే పల్లి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వాలీబాల్ కోచ్ బైకనీ కొమురయ్య, అథ్లెటిక్స్ కోచ్ బైకని శివ మణి, సబ్బు సంతోష్ పాల్గొన్నారు.

